
ప్రజాజ్యోతి
నిజామాబాద్
కామారెడ్డి
సోమవారం। 6। సెప్టెంబరు। 2025। పేజీలు 4




జలవిలయం

పుస్తకావిష్కరణ

2



# కాంగ్రెస్‌ది దోచుకో.. దాచుకో తీరు

2

మాజీ మంత్రి హరీష్

# విపత్తుపై రాజకీయమా? సిగ్గు చేటు

3

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

# కాంగ్రెస్‌ది దోచుకో దాచుకో తీరు..

## –మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు



గాంధారి, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి)
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకో.. దాచుకో అన్న తీరులో వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి.హరీష్‌రావు విమర్శించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజల సంక్షేమ పథకాలను కత్తిరించి, వాటికి నిధులు కేటాయించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తోందని ఆయన మండిపడ్డారు. శనివారం గాంధారి మండల కేంద్రంలో బీజేపీ నుంచి తిరిగి బీఆర్ఎస్‌లో చేరిన మాజీ జడ్పీటీసీ హరాలే తానాజీ రావుకు హరీష్‌రావు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం కృషి చేయడం లేదని, బీజేపీ నేతలు తెలంగాణ ప్రయోజనాలపై నోరు మెదపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ప్రవహించే గోదావరి నదీ పుష్కరాల కోసం ఆంధ్రప్రదేశ్‌కు రూ.100 కోట్లు కేటాయించిన కేంద్రం, తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ కూడా కేటాయించలేదు. ఇది తెలంగాణపై బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం," అని ఆయన అన్నారు. బీజేపీ తెలంగాణ ఎంపీలు, కేంద్ర మంత్రులు ప్రజల తరపున మాట్లాడే ధైర్యం చేయడం లేదని ఎద్దేవా చేశారు. "బీజేపీ అంటే సబ్‌కాంట్రాక్ట్ ప్రభుత్వం... సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ అంటారు కానీ సబ్‌బకాస్ చేస్తున్నారు," అని హరీష్‌రావు విమర్శించారు. తెలంగాణ హక్కులు కాపాడే విషయంలో బీజేపీ మౌనం వహిస్తోందని హరీష్‌రావు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 300 మంది బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. స్థానిక నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యం

### మధుసూదన్‌రావు

గాంధారి, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి)
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోవాలని మండల బీజేపీ అధ్యక్షులు మధుసూదన్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం గాంధారిలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ శక్తిని పెంచే దిశగా ప్రతి కార్యకర్త బాధ్యతగా పని చేయాలని, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్ స్థాయిల్లో విజయాలు సాధించాలని సూచించారు. ఎన్నికల ఇంచార్జి, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు పాటిల్ మాట్లాడుతూ ఎ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నిజమైన కార్యకర్తలకే టిక్కెట్లు కేటాయిస్తామన్నారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ఈ అవకాశాన్ని బీజేపీ ఉపయోగించుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలు అమలు చేయలేదని, ఆ విషయాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి రాంసింగ్, మాజీ మండల అధ్యక్షులు సాయిబాబ, శివాజీరావు, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరాలి




భిక్కనూరు అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు మండలంలో బిజెపి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి ఆదేశాలతో ఆదివారం పద్మశాలి సంఘం లో, ఆధ్వర్యంలో బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీటీసీ,జడ్పీటీసీ, సర్పంచ్, వార్డ్ మెంబర్ లుగా బిజెపి అభ్యర్థులు అన్నిచోట్ల పోటీ చేయాలని, పోటీ చేసి అధిక సంఖ్యలో గ్రామాల్లో బిజెపి పార్టీని బలోపేతనీకి కృషి చేయాలని, గెలుపే లక్ష్యంగా బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవడం కోసం పార్టీలోని ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశం పెట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాల ద్వారా జరుగుతున్న మంచిని ప్రజలకు వివరిస్తూ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఈ కార్యక్రమంలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు. మండల ఇన్చార్జి శ్రీధర్, అద్వెల్లి తిరుమలేష్, రంజిత్ రెడ్డి, రెడ్డి గారి రమేష్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జలవిలయం పుస్తకావిష్కరణ




కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 05. (ప్రజాజ్యోతి)
ఇటీవల కామారెడ్డి జిల్లాను అతలాకుతలం చేసిన వర్ష బీభత్స రోదనను భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను కవులు తమ కవిత్వంతో వివరించిన పుస్తకం "జలవిలయం" లో అనేక సూచనలు ఉన్నాయని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ అన్నారు .శనివారం కామారెడ్డి లోని తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో కామారెడ్డి వర్ష బీభత్సం కవిత్వం జలవిలయం పుస్తకాన్ని తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గఫూర్ శిక్షక్ మాట్లాడుతూ కామారెడ్డి లో మేఘ విస్ఫోటనం సృష్టించిన వరద తాకిడిలో కామారెడ్డి జిల్లా అతలాకుతలం అయ్యిందని వరద ఒకవైపు చుట్టుకుంటే ప్రజలు సర్వం కోల్పోయారని రైతుల పంటలన్నీ నష్టపోయాయని ఊహించని విధంగా ఈ విస్ఫోటనం జరిగినప్పటికీ కామారెడ్డి ప్రాంత ప్రజలకు తీరని శాపాన్ని మిగిలిచ్చిందని కామారెడ్డి లోని నాలాలు కబ్జాలకు గురి అయ్యాయని, అండర్ డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం నీటిని సరి అయిన రీతిలో పంపించే వ్యవస్థ లేకపోవడం చెరువులు వాగులు కబ్జాలకు గురికావడం కామారెడ్డికి తీరని నష్టాన్ని కలిగించిందని, ప్రజల బాధలను రైతుల బాధలను ఈ జలవిలయం పుస్తకంలో రికార్డ్ చేశామని, పర్యావరణ సమస్యల పట్ల జనం జాగృతం కావలసిన అవసరం ఉన్నదని ఈ పుస్తకంలో భవిష్యత్తులో ఇలాంటి విపత్తులు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు కవితల రూపంలో సూచించామన్నారు. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకటి అధ్యక్షత వహించగా తెరవే ప్రధాన కార్యదర్శి మోహన్ రాజ్ ఎన్నిల ముచ్చట్లు సమన్వయకర్త గంగా ప్రసాద్ తెరవే జిల్లా ఉపాధ్యక్షులు మంద పీతాంబర్ , నాగభూషణం, రామచంద్రం, సంగ గౌడ్, తిరుపతిరావు, తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పరుగు పందెంలో మరోసారి సత్తా




భిక్కనూరు అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు పట్టణానికి చెందిన భరత్ రాజ్ పరువు పందెంలో మరోసారి తన సత్తా చాటుకున్నాడు. ఆదివారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన పింక్ విక్టరీ రన్ 2025 లో భాగంగా 10 కిలోమీటర్ల పరుగు పందెంలో భిక్కనూరు మండలానికి చెందిన నిరీక్షణ మొదటి బహుమతి, రామేశ్వర్ పల్లికి చెందిన నందిని రెండో బహుమతి, భరత్ రాజ్ రెండో బహుమతిని సొంతం చేసుకున్నారు. పొందిన విజేతలు మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర స్థాయి విజేతలుగా నిలవడమే తమ లక్ష్యం అని తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమావేశం

బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 5
బిబిపేట మండల కేంద్రంలో ఆదివారం రోజున భారతీయ జనతా పార్టీ బీబీపేట్ మండల అధ్యక్షులు అల్లం ప్రవీణ్ యాదవ్ గారి ఆధ్వర్యంలో మండల నాయకులకు మరియు జిల్లా నాయకులు గ్రామ అధ్యక్షులకు బూత్ అధ్యక్షులకు కార్యకర్తలతో స్థానిక సంస్థల ఎన్నికలలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. రాబోయే (%గ్రూజ , వీూజ%, సర్పంచ్ వార్డు మెంబర్) బిజెపి అభ్యర్థులు కచ్చితంగా పోటీ చేసి అధిక సంఖ్యలో గెలవాల్సిందేనాని గ్రామాలలో బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవడం కోసం కార్యకర్తలు అందరు సిద్ధంగా వున్నారని అన్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే శ్రీ కాటిపల్లి వెంకటరమణ రెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు గారి ఆదేశాలనుసారం ఆదివారం బీబీపేట్ పట్టణంలోని లక్ష్మి నర్సింహా ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఇ సమావేశనికి బీబీపేట్ మండల్ ఇంచార్జ్ గా కామారెడ్డి అసంబ్లీ కన్వీనర్ శ్రీ కుంట లక్ష్మారెడ్డి గారు రావడం జరిగింది.



## వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 5 (ప్రజా జ్యోతి)
కలెక్టర్ ఆదేశంతో వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు. నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలంలో ఆదివారం ముషీర్ నగర్, తాళ్ల రామడ్గు, కొండూరు గ్రామాలలో ఐడిసి ఎమ్మెస్ వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని మేనేజర్ నాగేష్ తెలిపారు. సన్నం వడ్లకు 2369 మద్దతు ధర దొడ్డుబడ్లకు 2389 రూపాయలు ఇస్తున్నట్లు మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అనీష్ సెంటర్ ఇన్చార్జి సంతోష్ నాయక్ కుందేళ్ళ శ్రీనివాస్ ప్రవీణ్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తు పై రాజకీయమా? సిగ్గుచేటు

## ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 05. (ప్రజాజ్యోతి) ప్రజలు ప్రకృతి వైపరీత్యంతో కాకావికాలం చెందుతే వారిని పరామర్శించడానికి మీకు నెలరోజుల తర్వాత తీరిందా, లేదా స్థానిక ఎన్నికల లబ్ధి కోసమా ? బిఆర్ఎస్ అధికారంలో ఉన్న పది సంవత్సరాల్లో వర్షాలు వడగళ్ల వాన వల్ల ఎన్నోసార్లు పంట నష్టం జరిగినా ఏ ఒక్కసారి కూడా రైతులను ఆదుకోలేదు, ఇక్కడి ప్రజలపై ప్రేమతో రాలేదు స్థానిక ఎన్నికల్లో పరువు కాపాడుకోవడానికి హరీష్ రావు పర్యటన అని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ హరీష్ రావు పర్యటన పై అన్నారు. ఈ సందర్భంగా ఆయన తన నివాసంలో మాట్లాడుతూ కుటుంబ సమస్యలు నుండి తేరుకొని బాధితులను పరామర్శించడానికి నెల రోజులు పట్టిందని, ప్రజల నివాసాలు నీళ్లతో కొట్టుకు పోయి హహకారాలు చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఎటుపోయారన్నారు. వర్షాల్లో ప్రమాదమని తెలిసి కూడా ముఖ్యమంత్రి హెలిపాడ్ లో ముంపు ప్రాంతాలు చూడడానికి వచ్చారన్నారు. వాతావరణం అనుకూలించక ప్రజలను పరామర్శించలేకపోయారని,

తిరిగి రెండు రోజుల్లో వచ్చి నష్టపోయిన రైతులతో మాట్లాడి వారిని పరామర్శించి వారి కుటుంబాలకు తక్షణ సహాయం కింద 11 వేల రూపాయల చొప్పున చనిపోయిన వారి కుటుంబాలకు నాలుగు లక్షలు అందించారన్నారు. నాలుగు గంటలలో రోడ్లను మరమ్మతు చేసి రాకపోకలను పునరుద్ధరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రివ్యూ నిర్వహించి అధికారులను సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించడం జరిగిందన్నారు. వారు ఇచ్చిన నివేదికను కేంద్రానికి పంపించడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం నుండి చేయాల్సిందంతా చేస్తున్నారు. కేంద్రం నుండి ఇప్పటివరకు ఏలాంటి సహాయం అందలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీని ప్రజలు మర్చిపోయే రోజులు వచ్చాయి, వారి హయాంలో దోపిడి తప్ప రైతులకు, ప్రజలకు ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. రుణమాఫీ చేయలేదు, రేషన్ కార్డులు ఇవ్వలేదు, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదు, ఉద్యోగులకు జీతాలు సరిగా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 65 వేల ఉద్యోగాలు ఇచ్చాం, పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదనీ, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తున్నాం అన్నారు. హౌసింగ్ కార్పొరేషన్ ఎత్తివేసి డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని పదేళ్లలో నియోజకవర్గానికి 100 బెడ్ రూమ్ లు ఇవ్వలేదన్నారు. అదే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లను అందిస్తుందనీ, తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రైతు భరోసా అందించాం, ఇప్పటివరకు 27 వేల కోట్ల రూపాయలు రైతు రుణ మాఫీ చేసాం, పేదలకు సన్న బియ్యం, 200 యూనిట్లు ఉచిత కరెంటు 500 కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించి ప్రజాపాలన అందిస్తున్నాం అన్నారు. మీ ప్రభుత్వం డ్వాక్రా సంఘాలను నిర్వీర్యం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో మహిళ సంఘాలను పటిష్టం చేయడం జరుగుతుందన్నారు.

**మీది మాటల ప్రభుత్వం, మాది చేతల ప్రభుత్వం**

బయట కేంద్రం పై మాట్లాడతారు , లోపటి నుండి బిజెపికి సహాయం అందిస్తుంటారు. నిన్నటి ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో కూడా కేంద్రానికి సహాయపడ్డారు, వారి ప్రతి బిల్లుకు పరోక్షంగా ప్రత్యక్షంగా మద్దతు తెలిపారు. ప్రజలందరికీ ఈ విషయం తెలిసే మిమ్మల్ని ఓడించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అడ్రస్ గల్లంతు అవుతుందన్నారు.


## ఘనంగా రెడ్డి మల్లేష్ జన్మదినం



రామారెడ్డి అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి) మాజీ ఎమ్మెల్యేలు మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గొల్లపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రెడ్డి మల్లేష్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమాన్ షిండే, జిల్లా అధ్యక్షులు ము,మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు,మాజీ ఎంపిపి నా రెడ్డి దశపతి రెడ్డి, తనజీరావు, శివాజీ రావు, సాయ గౌడ్, లింబద్రి,పెద్ద మల్లేష్ యాదవ్, కందుర్రి నరేష్, ఉపాధ్యాక్షులు యూత్ అధ్యక్షులు సుమన్ సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి శ్రీధర్ ఉద్యమ నాయకులు పులి ఉద్యమ నాయకులు జంగం లింగం, సమక్షంలో గొల్లపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రెడ్డి మల్లేష్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది.

## శ్రీవారి కల్యాణ మహోత్సవం

నిజామాబాదు రూరల్: అక్టోబర్, 5 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి తెలంగాణ ప్రత్యేక పోలీస్ 7 వ బెటాలియన్ నందు, కమాండెంట్ దంపతులు భవాని సత్యనారాయణ ఆధ్వర్యంలో బెటాలియన్ ఆవరణయందు, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి నిత్య వాహనము, బలిహరణం నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగిందని కమాండెంట్ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ సిహెచ్ సాంబశివరావు, అసిస్టెంట్ కమాండెంట్స్ కె.పి శరత్ కుమార్, కె.పి సత్యనారాయణ, ఆర్ఐఎస్, సిబ్బంది, కుటుంబ సభ్యులు , లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందుకున్నారు.





## భారీ వర్షాల నేపథ్యంలో జర అప్రమత్తం

నాగిరెడ్డిపేట్, అక్టోబర్5(ప్రజాజ్యోతి) జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలపడంతో మండలంలోని బెజగం చెరువు తండాను ఎంపీడీవో లలిత కుమారి ఆదివారం సందర్శించారు. గత నెల కురిసిన భారీ వర్షాలకు బెజగం చెరువు తండాకు వెళ్లే రహదారి మధ్యలో గల వంతెన కొట్టుకపోవడంతో తాత్కాలిక మరమ్మతులు చేసి వంతెనను ఏర్పాటు చేశారు. కాగా వర్షాలకు వరద నీరు ఈ వంతెన పై ప్రమాదకరంగా ప్రవహించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వంతెన వద్దకు ఎవరు వెళ్ళవద్దని తాండావాసులను సూచించారు. వారి వెంట పంచాయతీ అధికారి ప్రభాకర్ చారి, పంచాయతీ కార్యదర్శి అనిత తండావాసులు ఉన్నారు

## చరిష్మా ఉన్న అభ్యర్థుల కోసం కసరత్తు



భిక్కనూరు అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి) రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా మండలంలోని 18 గ్రామపంచాయతీలకు దీటైన అభ్యర్థుల కోసం ప్రధాన పార్టీల అభ్యర్థులు మరియు పార్టీ నాయకులు కసరత్తు ప్రారంభించారు.ప్రజలతో మమేకమై ఉన్నటువంటి వ్యక్తుల కోసం పార్టీ శ్రేణులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.భిక్కనూరు మండలంలో జడ్పిటిసి మరియు ఎంపీటీసీ స్థానాలు బీసీ జనరల్ కావడం వల్ల సరేనా అభ్యర్థుల కోసం ప్రధాన పార్టీలు ముమ్మరమైన అన్వేషణ ప్రారంభించారు.

## కాంగ్రెస్ యూత్ కార్యవర్గం ఎన్నిక



రామారెడ్డి అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సర్దార్ నాయక్ ఆదేశానుసారం రామారెడ్డి మండల అధ్యక్షులు పిప్పరి గణేష్, ఆధ్వర్యంలో రామారెడ్డి మండల యూత్ మరియు టౌన్ యూత్ కమిటీ ఏర్పాటు చెయ్యడం జరిగింది.మండల యూత్ ఉపాధ్యక్షులు ఎండి అర్షద్, సెక్రటరీ గాండ్ల రంజిత్, రామారెడ్డి టౌన్ యూత్ కమిటీ అధ్యక్షులు కుశనోళ్ల ప్రవీణ్,ఉపాధ్యక్షులు తూర్పు ప్రశాంత్, ధర్ని రమేష్, జనరల్ సెక్రటరీ ధర్మారం సుమన్, జాయింట్ సెక్రటరీ హెచ్చి హైదర్ ని ఎన్నుకోవడం జరిగింది.స్థానిక ఎన్నికల్లో యువకులు కాంగ్రెస్ పార్టీనీ విజయం దిశగా తీసుకెళ్తాము అని తెలపడం జరిగింది.

# పోలీస్ కళాబృందాలతో ప్రజలు చైతన్యం



నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 5 (ప్రజా జ్యోతి) పోలీస్ కళాబృందాల ద్వారా ప్రజలలో మార్పు. ప్రజలను అనునిత్యం చైతన్య పరుస్తూ నిజామాబాద్ పోలీస్ కలర్ బృందం, మాదకద్రవ్యాల వైపు యువత మొగ్గు చూపకుండా చర్యలు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, మహిళల రక్షణ కోసం కొత్త చట్టాలపై అవగాహన, మార్చ్ నుండి సెప్టెంబర్ వరకు 117 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. గ్రామాలలో ఈ కళాబృందాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ వారికి తెలియని విషయాలను కళాబృందం వారు చక్కగా ఆటపాటలతో వివరిస్తున్నారు. దీని ద్వారా ప్రజలలో చాలా మట్టుకు మార్పు వచ్చిందని అన్నారు. కొంతమంది స్వార్థపరులు వారి యొక్క బలహీనతను సొమ్ము చేసుకుంటున్నారు అన్న సమాచారం మేరకు. ప్రజల మనసులో ఇంకా పటిష్టంగా ఉండటాన్ని దృష్టిలో పెట్టుకొని నిజామాబాద్ పోలీస్ శాఖ కళాబృందం వినూత్న ప్రచార పద్ధతులను చేపట్టింది. పల్లెలలో పట్టణాల్లో సాగుతున్న ఈ కార్యక్రమాల్లో కళాబృందం పాటల, నాటకాల రూపంలో ప్రజలను అలరిస్తూనే, మోసపూరిత మానసిక దోపిడి నుంచి వారిని కాపాడే సందేశాన్ని చక్కగా వివరిస్తున్నారని అన్నారు. నిజామాబాద్ పోలీస్ వ్యవస్థ ఒక పేరు "పోలీస్ కళాబృందం" ఈ కళాబృందం ప్రతి పల్లె పల్లె రాత్రనకా, పగలనకా ప్రజలకు పాటల రూపంలో నాటకాల రూపంలో చైతన్య పరుస్తూ భయాందోళనలు పారదోలి వారి యొక్క జీవితాలలో వెలుగు నింపడంతో నిజామాబాద్ పోలీస్ కళాబృందం సభ్యులు అహర్నిశలు కృషి చేస్తున్నారు.

# నవోదయకు విద్యార్థి ఎంపిక

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 5 (ప్రజా జ్యోతి) జవహర్ నవోదయ విద్యాలయం నిజామాబాద్ నందు (ఈ విద్యాసంవత్సరానికి 2025-26) ఆరవ తరగతి చదువుటకు నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాల విద్యార్థి గొల్ల రిశ్వంత్ ఎంపిక కావడమైనదని తెలుపుటకు సంతోషిస్తున్నాము. గత విద్యాసంవత్సరం జనవరి మాసంలో జవహార్ నవోదయ విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో ఆరవ తరగతి ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి ఎంపికకావడం పట్ల పాఠశాల ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య హర్షం వ్యక్తం చేశారు. నిజామాబాద్ నవోదయకు ఎంపికైన గొల్ల రిశ్వంత్ ను ఆర్. నర్సయ్య ప్రత్యేక జ్ఞాపికను అందించి సత్కరించారు. క్రమశిక్షణ తో బాగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆర్. నర్సయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు గొల్ల నవీన్ చామంతి ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# దళారులను నమ్మి మోసపోవద్దు

రెంజల్, అక్టోబర్ 05 ( ప్రజాజ్యోతి ) :
రెంజల్ మండల కేంద్రంలో ఆదివారం రెంజల్, నీలా గ్రామాలలో కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలోకొనుగోలు కేంద్రాన్ని సంఘం సభ్యులు, రైతుల సమక్షంలో ప్రత్యేక అధికారి అశోక్ కుమార్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ రైతులు ప్రైవేట్ దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఏ గ్రేడ్ 2,389 రూపాయలు, కామన్ వరి ధాన్యానికి 2,369 రూపాయల ధర నిర్ణయించిన మేరకు వరి ధాన్యాన్ని విక్రయించి లబ్ధి పొందాలని సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులకు కావాల్సిన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీఈవో ఇంద్రకరణ్ ,సొసైటీ సెక్రటరీ రాందాస్, రైతులు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

